

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఎన్నికల హామీల అమలులో వైకాపా విఫలం




**నెల్లూరు,సెప్టెంబరు4 ప్రభాతవార్త-విద్య** ఎన్నికల హామీల అమలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిదని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం నగరానికి విచ్చేసిన ఆయన ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాటా ్లడారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. ప్రజలను దోచుకుని కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టమే ధ్యేయంగా వారి పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారన్నారు. ఇతర పార్టీలను లేకుండా చేయ్యాలనే ఉద్దేశ్యంతో పావులు కదుపుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలు మద్యపాన నిషేదం, సిపిఎస్ రద్దు, అమలు కాలేదన్నారు. మధ్యాన్ని ఏరులై పారిస్తు వేలకోట్లను సంపాధిస్తున్నారని ఆరోపించారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఎన్నో అంచనాల నడుమ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ పాలన విధ్వంసంగా సాగుతుందని, గతంలో లేని ప్రజా వ్యతిరేఖతను ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం సంవత్సర కాలంలో మూటగట్టుకున్నారన్నారు. అవసరంలేని అనవసరపు సంక్షేమాన్ని చేస్తు ప్రజలపై మోయలేని అప్పులను చేస్తున్నారని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రా మిగలటానికి ముఖ్యమంత్రి నిర్ణయాలే కారణమన్నారు. అధానికి రాష్ట్రంలోని వనరులను కారుచౌకగా కట్టబెట్టే యత్నం చేస్తున్నారని దానిని సాగనివ్వ బోమని హెచ్చరించారు. ప్రభుత్వ పవర్ ప్లాంట్‌లను ప్రయివేటీకరించాలనుకోవటం దారుణమన్నారు. అలాగే ప్రజల పక్షాన ఉ ండాల్సిన పోలీసు వ్యవస్థ కళ్లముందే అనేక అన్యాయాలు జరుగతున్నా పటించుకోవటం లేదని పూర్తిగా ఏకపక్షంగా పోలీసులు ప్రభుత్వ కనుసన్నల్లో సంఘవిద్రోహశక్తులకు రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నటూ లేని విధంగా ప్రభుత్వానికి వ్యతిరేఖంగా మాట్లాలడే వారిపై దాడులు జరుగతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికలు రాష్ట్రాభివృద్దికి ఏంతో కీలకమని ప్రజలు విజ్ఞతతో ఎన్నికల్లో పాల్గొనాలన్నారు. ఆలాగే 14నుండి 27 వరకు జరగనున్న దేశరక్షణ బేరీల అందరూ పాల్గొని విజయవంతం చేయా ్యలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో మెరుపులతో కూడిన వర్షం



**వింజమూరు,సెప్టెంబర్4,ప్రభాతవార్త:** వింజమూరులో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షపు జల్లులు కురిశాయి . మధ్యాహ్నం వరకు సాధారణంగా ఉన్న వాతావరణం 4గంటల సమయంలో ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులతో, పిడుగులు పడిన శబ్ధాలతో ఆకాశం దద్ధరిల్లింది.ఉరుముల దాడికి ప్రజలు భీతిల్లిపోయారు. వర్షంలో కూడా గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. రైతన్నకు ఈ వర్షం ప్రయోజనకరంగా ఉంటుందని , ఇటీవల మెట్టపైర్ల కోసం భూములు దుక్కులు దున్ని ఉన్నారు. ఈ వర్ష ం ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## గిరిజనులకు ప్రత్యేక స్పందన కార్యక్రమం

**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లూరుజిల్లాలో నివశిస్తున్న గిరిజనుల సమస్యల పరిష్కారం నిమిత్తం ఇకపై ప్రత్యేకంగా గిరిజుల కొరకు స్పందన కార్యక్రమం ప్రతి సోమవారం నెల్లూరులో నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ(యానాదులు)ప్రాజెక్ట అధికారి తెలిపారు.నెల్లూరునగరంలోని కొండాయపాలెం గేటు సమీపంలో ఎస్ఐసి దర్గామిట్ట దగ్గర ఉన్న ప్రాజెక్ట అధికారి ఐటిడిఏ(యానాదులు)వారి కార్యాలయంలో సోమవారం ఉదయం 9గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని గిరిజనులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రతిభ గల వారికి ఎప్పటికి గుర్తింపు ఉంటుంది



**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త**ఏరంగంలోనూ ప్రతిబ కలిగిన వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర పేర్కొన్నారు. నగరంలోని మెప్మా కార్యాలయంలో సీ.ఎం.ఎం,సీఓటిఈలతో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రాజెకు డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర మాట్లాడుతూ మెప్మా చేపట్టే కార్యక్రమాల్లో విజయంతంగా అమలు చేసే సిబ్బందిని తప్పకుండా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.ఈసంధర్భంగా బాగా పనిచేసినటువంటి సివోలు,సిఎల్ఆర్పిలు,సీఎంఎంలకు పురస్కారాలు అందజేశారు.జగనన్న కాలనీలకు టిడ్కోలోను త్వరితగతిన ఇప్పించవలెనని తెలిపారు.ఇంకా సంఘాలలో ఎవరైనా చేరాలనుకుంటే మహిళలను వెంటనే చేర్పించాలని చెప్పారు.పిఎం.స్వానిది పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే ఇప్పించాలని కోరారు.

## జమద్దూరుపాడు వద్ద 300 రేషన్ బియ్యం బస్తాలు పట్టివేత



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** కావలి సమీపంలోని మద్దూరుపాడు వద్ద అక్రమంగా తరలివెళ్తున్న 300 రేషన్ బియ్యం బస్తాల లారీని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయిస్ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. ఒంగోలు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న ఈ రేషన్ బియ్యం లారీని అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## వేడుకగా గణేష్ నిమజ్జనం

గణనాధుని ప్రతిమల నిమజ్జనం ఆదివారం నెల్లూరు నగరంలో వేడుకగా జరిగింది. నగరంలోని ఇరగాళమ్మ గుడి సమీపంలో గణేష్ నిమజ్జన ఘాట్‌లో కోలాహలంగా నిమజ్జనం చేశారు. నెల్లూరు నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వినాయకచవితి సందర్బంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలను ఐదవ రోజు ఊరేగింపుగా తీసుకువచ్చి అత్యంత వైభవంగా నిమజ్జనం చేశారు.








## సీఎం పర్యటనకు రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఏర్పాట్ల పరిశీలన

**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఈనెల 6న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మకూరు నియోజవకర్గంలో మొట్టమొదటి సారిగా అడుగు పెడుతున్న తరుణంలో, దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి (సంగం) బ్యారేజి ప్రారంబోత్సవానికి వస్తున్న తరుణంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రతి నిత ్యం దగ్గరుండి పనులన్ని పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు,జిల్లా ఎస్‌పి విజయరావు, జాయింట్ కలెక్టర్‌లతో అందరితో ఎప్పటికప్పుడు పనులన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.సిఎం సభ విజయవంతం అయ్యేందుకు నాయకులందర్ని సమాయత్తం చేస్తు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అన్నకు మించిన తనయుడుగా పలువురు చేత ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి ఒక్కర్ని ఆప్యాయతగా పలకరిస్తు పనులన్ని వేగవంతంగా పూర్తి చేయిస్తున్నారు. గురుకుల పాఠశాల ఎదురుగా హెలిపా ్యడ్ ఏర్పాటు చేయగా జిల్లాకలెక్టర్ అధికారులతో పర్యవేక్షించారు.కలిగిరి రోడ్డులో సభావేదికను పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు. జిల్లా నలుమూలల నుండి వస్తున్న అతిధులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.బ్యారేజి వద్ద పూర్తి స్థాయిలో సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈనెల 6 న మిరుమిట్లు గొలిపే బాణా సంచితో,పూలవర్షం కురిస్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా గౌతంరెడ్డి (సంగం) బ్యారేజి నిర్మాణం ప్రారంభించేందుకు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు. నాయకులు,అదికారులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.



## సీఎం పర్యటనపై జిల్లా అధికారుల పరిశీలన

**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సమీపంలోని పంఛధార కర్మాగారం ఆవరణంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయడమే కాకుండా ఎవరికీ ఇబ్బంది కలిగించని విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యమంత్రి సంగం మండలంలో కార్యక్రమం ముగించుకుని నెల్లూరు పెన్నా బ్యారేజీ ప్రారంభిస్తారని ఈ సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ ఆవరణంలో హెలికాప్టర్‌లో దిగుతారని, దీనికి సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చౌడేశ్వరి, నగర డీఎస్పీ అబ్దుల్ సుభాన్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కోటారెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



**-ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రైల్ రన్**

మంగళవారం ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా పోతిరెడ్డిపాలెం గ్రామంలోని షుగర్ ఫ్యాక్టరీ ఆవరణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతంలో ఆదివారం ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రైల్ రన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను డాగ్‌స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందం సభ్యులు నిశితంగా పరిశీలించారు.

## సాకారం కాబోతున్న జలయజ్ఞ స్వప్నం





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** సుదీర్ఘమైన అంటే 13 సంవత్సరాల జలయజ్ఞ స్వప్నం సాకారం కాబోతుంది.....సుమారు రూ. 600 కోట్ల రూపాయలకు పైగా నిధులతో నిర్మితమైన నెల్లూరు-సంగం బ్యారేజ్‌లు నెల్లూరుజిల్లాకు ఆభరణాలు కానున్నాయి.... పెన్నానదిపై నిర్మించిన ఈ రెండు బ్యారేజ్‌ల వల్ల పెన్నా వరద ప్రవాహ నియంత్రణకు మార్గం సుగమం అయింది.....7.5 లక్షల క్యూసెక్కుల సామర్ధ్యంతో సంగం-10.95 లక్షల క్యూసెక్కుల సామర్ధ్యంతో నెల్లూరు బ్యారేజ్‌లు ప్రారంభానికి సిద్దమయ్యాయి.....కొత్త బ్యారేజ్‌లతో పెన్నార్‌డెల్టా ఆయకట్టుకు ఒక ధోకా లేని పరిస్దితి ఏర్పడడంతోపాటు ఒక టిఎంసి నీటిని నిల్వచేసే పరిస్దితి....నెల్లూరు బ్యారేజ్ నిర్మాణంతో కోవూరు ఇతర ఉత్తర ప్రాంత ప్రయాణం మరింత చేరువ....నూతన బ్యారేజ్‌లతో సంగం-నెల్లూరు ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందే పరిస్దితి......వివరాల్లోకి వెలితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన జలయజ్ఞం జిల్లాలో సాకారం కాబోతుంది. పెన్నానదిపై బ్యారేజ్‌లు నిర్మించాలన్న సుదీర్ఘ స్వప్నం నెరవేరబోతోంది. పెన్నార్‌డెల్టా స్దిరీకరణ ఆయకట్టు-సాగు-తాగునీటి పంపిణీ, పెన్నా వరదనీటి నియంత్రణకు నెల్లూరు-సంగం బ్యారేజ్‌లు వేదికలు కాబోతున్నాయి. ఉవ్వెత్తున ముంచెత్తే వరదనీటితో ఊళ్ళూ.. ఏర్లా..గ్రామాలు..పొలాలూ...జనవాసాలూ కకావికలం అయ్యే పరిస్దితిని రెండు బ్యారేజ్‌లు అడ్డుకో నున్నాయి. 2008-09లో మొదలైన రెండు బ్యారేజ్‌ల నిర్మాణం 13 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కొనసాగి రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జాతికి అంకితం కాబోతున్నాయి.

**కొత్త బ్యారేజ్‌ల అవశ్యకత గుర్తించిన వైఎస్ఆర్**

బ్రిటీష్‌హయాంలో అంటే దాదాపు 135 సంవత్సరాల క్రితం సర్ ఆర్దర్‌కాటన్ నెల్లూరు-సంగం ఆనకట్టలు రూపుదిద్దుకున్నాయి. సుదీర్ఘకాలంగా పెన్నానదికి వస్తున్న వరదప్రవాహం ధాటికి ఈ ఆనకట్టలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సంగం నుండి కనుపూరు-కావలి కాలువలకు..నెల్లూరు నుండి సర్వేపల్లి-జాఫర్‌సాహెబ్ కాలువల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అప్పట్లో ఈ ఆనకట్టలు నిర్మించారు. రెండు ఆనకట్టలు నిర్మించి శతాబ్దంపై కావడం..ఆనకట్టలు బాగా దెబ్బతినడంతో వాటికి ప్రత్యామ్యాయంగా నూతన బ్యారేజ్‌ల ఆవశ్యకత ఏర్పడింది. దీన్ని దృష్టిలో పెట్టుకొనే వైఎస్ఆర్ నూతన బ్యారేజ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం..వీటిని జలయజ్ఞంలో చేర్చడం జరిగింది.

**నత్తనడకన సాగిన నిర్మాణం** నిన్నొక కల-నేడు ఒక నిజం ..ఇది జలయజ్ఞం నినాదాం. పరిగెత్తే నీటిని నడిపిద్దాం..నడితే నీటిని నిలువరిద్దాం..అంటూ రాలేగావ్‌సద్దిలో అన్నాహజారే నింపిన స్పూర్తిని ఆచరణగా తీసుకున్న దివంగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 2008లో సంగం-నెల్లూరు బ్యారేజ్‌లకు అంకురార్పణ చేశారు. రూ. 300 కోట్ల రూపాయలతో రెండు బ్యారేజ్‌ల నిర్మాణం పూర్తిచేయాలని ఆనాడు బావించినప్పటికీ నిధుల లేమి..ప్రభుత్వాల మార్పు..అంతకంతకీ పెరిగిన నిర్మాణవ్యయం కారణాలతో రెండు బ్యారేజ్‌ల నిర్మాణ వ్యయం రెట్టింపు అంటే రూ. 600.63 కోట్లకు చేరుకుంది. రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం నెల్లూరు-సంగం బ్యారేజ్‌ల నిర్మాణం నత్తనడకన సాగింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి ఊపందుకున్న బ్యారేజ్‌ల నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది.

**సంగం బ్యారేజ్..** సంగం వద్ద పెన్నానదిపై గతంలో వున్న 1.6 కిలోమీటర్ల ఆనకట్ట స్దానంలో నూతన బ్యారేజ్ నిర్మించాలని తలపెట్టారు. సుమారు 145.50 కోట్ల ప్రాధమిక అంచనాలతో 2008లో ఈ బ్యారేజ్ నిర్మాణానికి శంకుస్దాపన జరిగిందది. పెన్నా వరదనీటిని నియంత్రిస్తూ సమీప పెన్నార్‌డెల్టా ఆయకట్టుకు సాగునీటి-తాగునీటి అవసరాల కోసం ఈ బ్యారేజ్‌ను డిజైన్ చేశారు. సుమారు 82 ర్యాంప్‌లు..85 స్ధంభాలు..అంతే శ్లాబులు..7.5 లక్షల క్యూసెక్కల వరద ప్రవాహపంపిణీ (డిశ్చార్జ కెపాసిటీ) సామర్ద్యంతో సంగం బ్యారేజ్ నిర్మించారు. 0.45 టిఎంసి నీటి నిల్వ సామర్ధ్యం..కుడివైపు కనుపూరు, నెల్లూరు ట్యాంక్ సప్లై ఛానల్స్...ఎడమవైపు కనిగిరి, కావలి, దువ్వూరు కాలువలకు నీటిని మళ్ళించేలా బ్యారేజ్ నిర్మాణం జరిగింది. రూ. 145.5 కోట్ల అంచనాలతో మొదలైన ఈ బ్యారేజ్ నిర్మాణవ్యయం 13 ఏళ్ళలో అంతకంతకీ పెరిగింది. రూ. 335.8 కోట్ల రూపాయల నిధులతో హార్విన్స్ కనస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంగం బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తిచేసింది.

**నెల్లూరు బ్యారేజ్** పెన్నానది రెండుగట్ల మధ్యలో 6.6 కిలోమీటర్ల మే రూ. 274.83 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు బ్యారేజ్ నిర్మించారు. 5717 పీసీసీ బ్లాక్‌లు..53 ర్యాంప్‌లు..57 ప్లేయర్స్ (దిమ్మెలు)తో కూడిన నెల్లూరు బ్యారేజ్ నిర్మాణం దాదాపుగా 14 సంవత్సరాలకు పూర్తయింది. సుదీర్ఘకాల నిర్లక్ష్యం..నిధుల లేమి...విపత్తులు-అడ్డంకుల నేపధ్యంలో ముగ్గురు కాంట్రాక్టర్లు మారగా ఆర్ఆర్ కోస్టల్ కనస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తిచేసింది. రూ. 1477.2 కోట్ల రూపాయల ప్రాధమిక అంచనాలతో మొదలైన నెల్లూరు బ్యారేజ్ నిర్మాణవ్యయం నిర్మాణం పూర్తయ్యేసరికి రూ. 274.83 కోట్లకు చేరుకుంది. సుమారు 10.95 లక్షల క్యూసెక్కుల సామర్ధ్యం వరద ప్రవాహ సామర్ధ్యం కలిగిన నెల్లూరు బ్యారేజ్ పెన్నానదికి దక్షిణభాగాన వున్న సర్వేపల్లి రిజర్వాయర్, జాఫర్‌సాహెబ్ కాలువ, ముత్తుకూరు కాలువల ఆయకట్టయిన 95 వేల ఎకరాలకు సాగునీరు అందించనుంది. ఇక నెల్లూరు నగరానికి అందించాల్సిన తాగునీటికి సంబందించి ఈ బ్యారేజ్ ఆయువుపట్టు కానుంది. అంతేకాకుండా నెల్లూరు-కోవూరు మధ్య దూరాన్ని మరింత దగ్గర చేయనుంది. ఇక నెల్లూరు నగరం నుండి పశ్చిమప్రాంతాలయిన కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలతోపాటు జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలయిన ఉదయగిరి, ఆత్మకూరు, ప్రకాశంజిల్లా పామూరు, కనిగిరి తదితరాల ప్రయాణంలో మూడున్నర కిలోమీటర్ల మేర తగ్గినుంది. అన్నింటికీ మించి ఈ బ్యారేజ్ నెల్లూరు, కోవూరు ప్రాంతాలో భూగర్భజలాలు స్దిరంగా వుంచనుంది.

**నీటినిల్వ మరింతగా...**

నెల్లూరు-సంగం బ్యారేజ్‌ల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో పెన్నానదికి వచ్చే వరద ప్రవాహాన్ని ఎక్కడికక్కడ నిల్వచేసే పరిస్దితి ఏర్పడనుంది. 78 టిఎంసి సామర్ధ్యం గల సోమశిల జలాశయ నిర్మాణం ఎప్పుడో పూర్తయినప్పటికీ కడపజిల్లాలోని కొన్ని ప్రాంతాలు మునిగిపోనున్న నేపధ్యంలో ఇప్పటివరకు ఆ జలాశయంలో పూర్తిసామర్ధ్యం నీటిని నిల్వచేసిన పరిస్దితులు లేవు. పెన్నరాక పెరుమాళ్లకెరుక అన్న చందాన వరదనీరు వచ్చినా నిల్వచేసుకొనే పరిస్దితి లేకపోవడంతో సోమశిలలో 70 టిఎంసిలు దాటితే పెన్నానదికి అక్కడి నుండి వృధాగా సముద్రానికి వదలాల్సిన పరిస్దితి. ప్రస్తుతం నెల్లూరు-సంగం బ్యారేజ్‌లు అందుబాటులోకి రావడంతో రెండుచోట్ల పెన్నా వరదనీటిని నిలవరిచే పరిస్దితి ఏర్పడింది. అదేవిధంగా పెన్నానదికి వరదలు వస్తే నిండా మునిగిపోయే నెల్లూరు నగరలోతట్టు ప్రాంతాలు ఇకపై నిశ్చింతగా వుండే అవకాశం వుంది. సంగం బ్యారేజ్ వల్ల పెన్నానదికి ఉత్తరాన వుండే సంగం, ఏఎస్‌పేట, కలిగిరి, దక్షణాన వుండే పొదలకూరు, చేజర్ల మండలాలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు భూగర్బ జలాలు గణనీయంగా పెరిగే పరిస్దితి ఏర్పడింది.

## బీద లక్ష్మీనందకు ఉత్తమ ఉపాధ్యాయ సేవా అవార్డు

**బిట్రగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామానికి చెందిన బీద లక్ష్మీనందకు వివిధ సేవా కార్యక్రమాలలో విశేష ప్రతిభ కనపర్చినందుకు ఈ నెల 5వ తేదిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతికి చెందిన కలాం ట్రస్ట్ వారు ఉత్తమ సేవా అవార్డుని బహుకరించారు. బీద లక్ష్మీనంద బిట్రగుంట గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వహించడమే కాకుండా సామాజిక బాధ్యతగా ప్రథమ చికిత్స, విపత్తుల నిర్వహణ మీద అవగాహన కార్యక్రమాలు యువతకు కల్పించినందుకు ఈ అవార్డును ఇవ్వడం జరిగిందని కలాం ట్రస్ట్ ఫౌండర్ బాషాసిరివెళ్ళ తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డు లభినంచినందుకు తనకు సమాజం మీద మరింత బాధ్యతను పెంచిందన్నారు. 2014 సంవత్సరం నుండి లైవ్ బ్లడ్ వరల్డ్ సంస్థ ద్వారా లైఫ్ సేవింగ్ స్కిల్స్ శిక్షణా కార్యక్రమాలతో తాను సేవా కార్యక్రమాలు ప్రారంభించానని ఆయన పేర్కొన్నారు.

## ఆర్‌సియంలో రక్తదాన శిబిరం




**బిట్రగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం ఆర్‌సియం చర్చి ఆవరణలో వి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చర్చి ఫాదర్ రెవ.పాల్ ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువతతో పాటు అధిక సంఖ్యలో మహిళలు స్వచ్ఛందంగా 30 యూనిట్ల రక్తాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అర్పతరాజ్, రాజారత్నం, కనకరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం



**బిట్రగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఆదివారం వివిధ గ్రామాలలో నెలకొల్పబడిన వినాయక విగ్రహాల్ని ఘనంగా ఊరేగింపు నిర్వహించి మండలంలోని తాటిచెట్లపాళెం సముద్ర తీర ప్రాంతంలో గట్టి పోలీస్ బందోబస్తు మధ్య నిమజ్జనం నిర్వహించారు. విగ్రహాల సంఖ్య అధికం కావడంతో ఆదివారం వేకువజాము నుంచి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అల్లూరులో వినాయకుని ఊరేగింపు



**అల్లూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** అల్లూరు దేవరపల్లి వారి వీధిలో వెలసియున్న వినాయకునికి వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఐదు రోజుల పాటు పూజలందుకుని ఆదివారం విశేష పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, బాణాసంచా శబ్దాల మధ్య స్వామి వారు గ్రామంలోకి ఊరేగింపుగా వచ్చారు. భక్తులు నైవేద్యాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలను ఉపాధ్యాయులు బుద్దు ఌకూరు భాస్కర్ పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం స్వామి వారిని నిమజ్జనానికి తరలించారు.

## డాక్టరేట్ అందుకున్న కృష్ణసాయి నాయుడు

**అల్లూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** అల్లూరు వాస్తవ్యుడు కృష్ణసాయి నాయుడు డాక్టరేట్ అందుకోవడంతో అల్లూరు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులోని ఇంటర్నేషనల్ అచీవర్స్ కౌన్సిల్, ఆసియా వేదిక్ కల్చర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణసాయి నాయుడు డాక్టరేట్ అందుకున్నారు. గతంలో కృష్ణసాయినాయుడు 2017 స్థాపించిన పవర్ ఆఫ్ యూత్ ద్వారా యువతను స్వచ్ఛంద సేవా ద్వారా నడిపిస్తూ బ్లడ్ డోనేషన్, ఫుడ్ డోనేషన్, ఉచిత వైద్యశిబిరం, వృద్ధులకు ఉచిత కంటి వైద్యం, వస్త్రాలు పంపిణీ సేవా కార్యక్రమాలు గుర్తించి ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్ అందుకున్న కృష్ణసాయినాయుడుని అల్లూరు ప్రజలు అభినందనలతో ముంచెత్తారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో సినీ దర్శకులు శుభ శ్రీరాజన్, మాజీ శాసనసభ్యులు మనోకరన్, వివిధ రాష్ట్రాలకు చెందిన సమాజ సేవకులు పాల్గొన్నారు.

## ఆపదలో వున్న స్నేహితుడ్ని ఆదుకున్న తోటి స్నేహితులు



**అల్లూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** అల్లూరు రాయాజి వీధిలో నివాసం వుంటున్న కత్తుల విజయకుమార్‌కు గతంలో యాక్సిడెంట్ అయినందు వల్ల కదలలేని స్థితిలో ఇంటిలో వున్న ఆయనకు ఆదివారం అల్లూరు రామకృష్ణ జూనియర్ కళాశాలలో విజయ్‌కుమార్‌తో కలిసి చదువుకున్న 10వ తరగతి స్నేహితులు 10 వేల రూపాయలు అందజేశారు. ఆపదలో వున్న స్నేహితుడ్ని ఆదుకున్న తోటి స్నేహితుల్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులకు విజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## నిమర్జనానికి బయలు దేరిన గణనాదులు



కలిగిరి, శప్టెంబర్4, ప్రభాతవార్త; 5రోజులు బక్తులనుండి పూజలందుకున్న గణనాదులు 5వ వరోజు నిమర్జనానికి బయలు దేరినారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో బజారు కూడళ్లల్లో చలువ పందిళ్లవేసి వినాయకునికి అత్యంత బక్తిశ్రద్దలతో పూజలు చేశ్శారు. బజనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి బజారులోనూ వినాయకుని విగ్రహాలు వద్ద అన్న దాన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఇక ఈ ఐదురోజులు యువత ఆనందాల కు అవదులు లేవు. డిజెలు సౌండ్‌తో చెవుల్లో ఉన్న తుప్పునంతా వదలకొట్టారు. ఆదివారం వినాయకుని నిమర్జనం సందర్భంగా కోలాటాలు ,డిజెలు, తప్పెట్లు తాళాలతో గ్రామ ఊరేగింపుఅనంతరం నిమర్జన యాత్రను యువతీ యువకులు ఆనందాలమద్య ముగించారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, సతీమణి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈఅన్నదాన కార్యక్ర మానికి చుట్టపక్కల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైభవంగా స్వామివారి గ్రామోత్సవాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం పాలకమండలి సభ్యులు సుప్రజ, మల్లికార్జున్‌రావు, తదితరులు ఉన్నారు.

## ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం వేగవంతం కావాలి



**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచనలు, జిల్లా అధికారుల ఆదేశాలతో ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బూత్ లెవల్ అధికారి ఈ కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఇచ్చిన లక్ష్యాలను నూరుశాతం పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, రమణయ్యలు ఉన్నారు.

## జిల్లా అపస్మా రాష్ట్రానికే ఆదర్శం



**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌లో జిల్లా అసోసియేషన్ ఆదర్శమని అపస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. తులసీ విష్ణుప్రసాద్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో ఆదివారం అపస్మా కోవూరు నియోజకవర్గంలోని అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టీచర్స్ ఫెస్ట్ -2022 కార్యక్రమాన్ని నిర్వహించి ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తమ అసోసియేషన్‌కు 17,256 మంది సభ్యులు ఉంటే అందులో కేవలం నెల్లూరు జిల్లాకు సంబంధించి 9 వేల మంది ఉన్నారని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాల అభివృద్ధికి అపస్మా నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేలా చేపడుతున్నామన్నారు. భావిభారత పౌరులుగా విద్యార్థిని తీర్చిదిద్దగలిగే సత్తా కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీధర్, రాష్ట్ర అడ్వైజర్ ఎం. సౌరెడ్డి, అపస్మా జిల్లా కార్యదర్శి వై. వెంకటరమణయ్య, కోశాధికారి టి. వెంకటకృష్ణారావు, గౌరవాధ్యక్షుడు వి. విజయకుమార్‌రెడ్డి, ఈసీ మెంబర్లు సీహెచ్ శ్రీనివాసులు, అపస్మా కోవూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం. దయాకర్‌రెడ్డి, కోశాధికారి కె. రాధికారెడ్డి, కార్యదర్శి ఎస్‌కే మొహిద్దీన్, ఈసీ సభ్యులు పి. శ్రీనివాసులురెడ్డి, ఏ. రామసుబ్బారెడ్డి, నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్‌లు ఉన్నారు.

## సమాజ నిర్ధేశకులు ఉపాధ్యాయులే



**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** : విద్యను నేర్పి వివేకం విజ్ఞానం పూర్తి స్థాయిలో నింపి నాగరికతను నేర్పించి మన జీవితానికే అర్థం తెలిపిన వారు గురువులేనని అటువంటి వారిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ఎదగాలని అపస్మా జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీధర్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో ఆదివారం అపస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా అభినందన పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా ఇబ్బంది పడ్డాయన్నారు. అయినా కూడా కొంతమంది ప్రైవేట్ కరస్పాండెంట్‌లు ఉపాధ్యాయులను ఆదుకున్నారన్నారు. ఈ సంవత్సరం ప్రకటించిన 10వ తరగతి పరీక్షల్లో 90 శాతంపైగా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సాధిస్తే, ప్రభుత్వ పాఠశాలలో మాత్రం 53 శాతం మాత్రమే ఫలితాలు వచ్చాయన్నారు. ఇందుకు కారణం తమ పాఠశాలలోని ఉపాధ్యాయుల అంకితభావమేనని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు నైపుణ్యం లేనివారని, వారు చదువు చక్కగా చెప్పరనే అపోహ ఉందని , దానికి ధీటుగా ఈ సంవత్సరం 90 శాతం పైగా ఫలితాలు సాధించి చూపామన్నారు. ఉపాధ్యాయుడు సమాజాభివృద్ధిలో కీలకమని ఉపాధ్యాయుడే పక్కదారిన పయనిస్తే సమాజం భ్రష్టుపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అపస్మా ప్రధాన కార్యదర్శి కె. తులసీ విష్ణు ప్రసాద్, రాష్ట్ర అడ్వైజర్ ఎం. సౌరెడ్డి, అపస్మా జిల్లా కార్యదర్శి వై. వెంకటరమణయ్య, కోశాధికారి టి. వెంకటకృష్ణారావు, గౌరవాధ్యక్షుడు వి. విజయకుమార్‌రెడ్డి, ఈసీ మెంబర్లు సీహెచ్ శ్రీనివాసులు, అపస్మా కోవూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం. దయాకర్‌రెడ్డి, కోశాధికారి కె. రాధికారెడ్డి, కార్యదర్శి ఎస్‌కే మొహిద్దీన్, ఈసీ సభ్యులు పి. శ్రీనివాసులురెడ్డి, ఏ. రామసుబ్బారెడ్డి, నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్‌లు ఉన్నారు.

## వెంకటరమణయ్య కుటుంబీకుల సేవ స్ఫూర్తిదాయకం



**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** : నెల్లూరుకు చెందిన జి. వెంరట రమణయ్య పద్మావతిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 3 లక్షల వ్యయంతో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థస్వామి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని సత్యానంద ఆశ్రమ ప్రాంగణంలో నెల్లూరుకు చెందిన వెంకట రమణయ్య కుటుంబ సభ్యులు రూ. 3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఈ కుటుంబ సభ్యులు ఆ దేవుని చల్లని చూపు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, రమణయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

**చేజర్ల, సెప్టెంబర్4,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేజర్ల మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా వావిలేరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేరూరు వెంకటకిరణ్‌కుమార్ (స్కూల్ అసిస్టెంట్), బిల్లుపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పులికొల్లు నరహరి (ఎస్‌జిటి)లను ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ పేర్కొన్నారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వారిని జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేస్తారు. అందులో భాగంగా పాఠశాల అభివృద్ధి , నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను పి.వి.కిరణ్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. బోధనలోను, తరగతి గది నిర్వహణలోను మంచి ప్రతిభను కనపరచిన పులికొల్లు నరహరిని ఎంపిక చేశామని ఆయన తెలిపారు. వీరికి నెల్లూరు లోని కస్తూరిబా కళాక్షేత్రంలో సోమవారం ఉదయం అవార్డు ప్రధానం చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా వెంకటేశ్వర్లు

**చేజర్ల,సెప్టెంబర్4,ప్రభాతవార్త:** మండలంలో వృత్తి_నే దైవంగా భావించి తాను పనిచేసిన పాఠశాలల్లో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమంలతోపాటు ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఆది వెంకటేశ్వర్లును ప్రజాశక్తి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసినట్లు తెలిసింది . తిరుపతినాయుడుపల్లి, నూతక్కివారి కండ్రికలో పనిచేసి ఎంతో మంది విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసిన వెంకటేశ్వర్లను గ్రామస్తులు ,మండలంలోని ఉపాధ్యాయులు అభినందించారు. వెంకటేశ్వర్లుకు గురుపూజోత్సవం సందర్భంగా సోమవారం ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు. తాను పనిచేసిన పాఠశాలల్లో ఎస్‌జిటి అయినప్పటికీ ప్రాథమికోన్నత స్థాయి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించేవాడు. ఎన్.వి.కండ్రికకు చెందిన పూర్వ విద్యార్థిఇడుపులపాయలో సీటు సాధించి ఆర్థిక స్థోమత కారణంగా వెనుకంజవేయడంతో తానున్నానని ప్రోత్సహించి ఆ విద్యార్థిని కి చదువుకోసం అయ్యే ఖర్చు ను యూనియన్‌తోపాటు తన సొంత నిధులు కూడా వెచ్చించి వెన్నంటి ఉన్నాడు. విద్యార్థుల పట్ల , వారి అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించే వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు అర్హుడని పలువురు ఆయన్ను అభినందించారు.

## ఏపిజిఈఏ జిల్లా కౌన్సిల్ మహాసభ జయప్రదం చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** నెల్లూరు టౌన్‌హాల్‌లో ఈనెల 18న జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఈఏ) జిల్లా కౌన్సిల్ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ చైర్మన్ చొప్పా రవీంద్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన మందిరంలో జరిగిన ఏపిజిఈఏ నెల్లూరుసిటీ యూనిల్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా ప్రయత్నిస్తున్న ఉద్యోగ సంఘం ఏపిజిఈఏ ఒక్కటేనన్నారు. ఏపిజిఈఏ జిల్లా కౌన్సిల్ మహాసభ ఈనెల 18న నెల్లూరు టౌన్‌హాల్‌లో నిర్వహించడం జరుగుతుందన్న ఆయన రాష్ట్ర ప్రతినిధులు హాజరయ్యే ఈ సమావేశానికి జిల్లాలోని సంఘసభ్యులందరూ హాజరుకావాలన్నారు. ఈ సందర్భంగా ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షకార్యదర్శుల నేతృత్వంలో సంఘ జిల్లా మహిళా విభాగం ఏర్పాటయింది. కాగా ఈ సమావేశంలో ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షకార్యదర్శులయిన ఏనుగు రమణారెడ్డి, మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులరెడ్డి, మధుబాబు, శ్రీకాంత్, సుజాతాబాయి, విజయనిర్మల, సతీష్‌బాబు, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, నాగరాజు, కిరణ్, సురేష్, ఖాదర్‌భాషా, ఆరిఫ్, కృష్ణారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పధకాల వర్తింపు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** వివిధ ప్రభుత్వ శాఖలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ పధకాలు వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ (ఏపిజిఈఎఫ్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు డిమాండ్ చేశారు. నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి నెల్లూరుజిల్లా మహాసభలు ఆదివారం నెల్లూరు నవాబ్‌పేటలోని వ్యవసాయ మార్కెట్‌లో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్యఅతిధిగా హాజరయిన చేజర్ల సుధాకర్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పధకాలు వర్తింపజేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్-కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలన్న ఆయన ఆరోగ్యభద్రతపాటు జీతాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయవాది శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని..ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పధకాలు ముఖ్యంగా అమ్మఒడి, జగనన్న వసతిదీవెన, వృద్ధాప్య మరియు వికలాంగుల పెన్షన్ తదితర పధకాలన్నీ వర్తింపజేయాలన్నారు. అలాగే ఆర్టికల్ 21 మేరకు కాంట్రాక్ట్-ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. మహాసభలలో పాల్గొన్న వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటరత్నం మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగులకు సంబంధించి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని. పీఎఫ్-ఈఎస్‌ఐ సక్రమంగా అమలుచేయాలన్నారు. కాగా ఈ మహాసభలలో జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గం ఏర్పాటు ఈ సందర్భంగా నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్‌కె.రియాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.చిరంజీవి, కోశాధికారిగా ఎస్.చిరంజీవి, ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం, అశోక్, శివశంకరయ్య, జిల్లా సహాయ కార్యదర్శులుగా హరికృష్ణ, మస్తానయ్యలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని ఘనంగా సత్కరించారు.

## గ్రంధాలయ పఠనం అలవర్చుకోవాలి




**ఉలవపాడు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త** విద్యార్థులు గ్రంథాలయ పఠనం అలవర్చుకోవాలని, తద్వారా విజ్ఞానం మెరుగుపడుతుందని గ్రంథపాలకుడు తెలిపారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం-మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పిల్లలతో నీతి కథలు చదివించి వ్యాసాలు రాయించారు. ఇందులో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో సమ్మర్ క్యాంపు నిర్వహించినందున గ్రంధాలయానికి పిల్లలు భాగా అలవాటుగా వస్తున్నారని అన్నారు.

## ఆనందోత్సవాల నడుమ వినాయక నిమజ్జనం



**ఉలవపాడు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త** మండలంలో వాడవాడలా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్దలతో వినాయకుని వేడుకలు నిర్వహించారు. ఐదు రోజులుగా పూజలందుకున్న గణనాధులను ఆదివారం నాడు భాజా భజంత్రీల నడుమ ఆనందోత్సవాలతో మండల పరిధిలోని వినాయక విగ్రహాలను నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. ఆదివారం సెలవు దినం కావడంతో నిమజ్జన కార్యక్రమం జరిగే సముద్ర తీర ప్రాంతంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా కందుకూరు సీఐ ఆధ్వర్యంలో ఉలవపాడు ఎస్సై త్యాగరాజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రామాయపట్నం హైస్కూల్ ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ఉలవపాడు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రామాయపట్నం హైస్కూల్ ఉపాధ్యాయులు కొక్కిలిగడ్డ నాగేశ్వరరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 2022-23 సంవత్సరానికి ప్రభుత్వం ప్రకటించిన గురుపూజోత్సవ అవార్డుల ప్రధానం జిల్లా విద్యాశాఖాధికారి వారు ప్రకటించారు. ఇందులో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రామాయపట్నం నందు బయాలాజికల సైన్సు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొక్కిలిగడ్డ నాగేశ్వరరావు పొందడం జరిగింది. ఈ అవార్డును 5న రాష్ట్ర మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్, విద్యాశాక అధికారి, ఉన్నతాధికారుల సమక్షంలో అందజేయుచున్నారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయుడు నాగేశ్వరరావుని ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు షేక్ షౌకతుల్లా, పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

చేజర్ల,సెప్టెంబం4,ప్రభాతవార్త: మండలంలోని ఆదూరుపల్లి లో వినాయక నిమజ్జనం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక పూసల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని 5రోజులకు నిమజ్జనం చేశారు. ఉదయం ఉట్టిమహోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డిజె సందడులు , తీన్‌మార్ వాయిధ్యాల నడుమ యువత ప్రత్యేకంగా తయారు చేయించిన టీషర్ట్‌లను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామస్తులంతా వినాయకుని గ్రామోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారికి కొబ్బరికాయ సమర్పించి ప్రసాధాలను స్వీకరించారు.

## ఘనంగా గణనాధుల నిమజ్జనోత్సవం



**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** ఐదు రోజులుగా విశేష పూజలందుకున్న గణనాధుల్ని ఆదివారం ఘనంగా నిమజ్జనోత్సవం నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, బాణాసంచా శబ్దాలు, రంగులు చల్లు కుంటూ గణనాధుల ఊరేగింపు సాగింది. కావలి పట్టణం, తదితర ప్రాంతాల నుంచి ఊరేగింపుగా కావలి రూరల్ మండలంలోని తీర ప్రాంతాలు తుమ్మలపెంట, కొత్తసత్రం, చెన్నాయపాళెం సముద్రంలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. గణనాధుని నిమజ్జనం చేసి సముద్రంలో స్నానం చేశారు. నిమజ్జన సందర్భంగా తీర ప్రాంతాల సముద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు చేపట్టారు.

## ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ప్రాంతాల్లోని పాఠశాలల్ని విలీనం చేశారు



**కావలి రూరల్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనేక పాఠశాలలను విలీనం చేయడం జరిగిందని, అందులో అత్యధికంగా ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలో నివసించే ప్రాంతాల్లోనే పాఠశాలలను విలీనం చేశారని ఎమ్మెల్సీ యండ్లవల్లి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.జనవిజ్ఞాన వేదిక శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా 17వ వార్షిక మహాసభలు జిల్లా జెవివి అధ్యక్షులు చెంగయ్య అధ్యక్షతన కావలి పెన్షనర్స్ భవనంలో ఆదివారం జరిగాయి. ఈ సభలో ఎమ్మెల్సీ యండ్లవల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మతసామరస్యం పూర్తిగా దెబ్బతినిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్య వ్యతిరేక విధానాలకు అనేక పోరాటాలు కూడా చేయడం జరిగిందన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు చెంగయ్య మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక మూఢనమ్మకాలపై ప్రజల్ని చైతన్యపర్చాలన్నారు. గతంలో కూడా జనవిజ్ఞాన వేదికకు మతోన్మాదుల ద్వారా ఎన్నో బెదిరింపులు కూడా రావడం జరిగిందన్నారు. ఎన్నో ఆటుపోట్లను జెవివి ఎదుర్కొందన్నారు. సూర్యగ్రహణం అందరూ చూడవచ్చు, సహపంక్తి భోజనాలు చేయవచ్చు అని అందరూ సూర్యగ్రహణం చూశారని ఎవరికి ఏమి కాలేదన్నారు. ప్రజలు శాస్త్రీయ దృక్పదం కలిగి వుండాలన్నారు. మూఢ నమ్మకాలను విడనాడి విజ్ఞానాని పెంపొందించుకోవడానికి అనేక జెవివి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, కావలి జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ఐయంఎ కావలి శాఖ కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఆనంద్, జెవివి జిల్లా నాయకులు, కావలి శాఖ నాయకులు పాల్గొన్నారు.

## రూ.21 వెయ్యికి లడ్డు కైవసం చేసుకున్న శ్రీనివాసులురెడ్డి



**కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వేరోడ్డులో ఉన్న రాధాకృష్ణారెడ్డి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డు వేటంపాటలో రూ. 21 వేలకు శాంతినగర్‌కు చెందిన శ్రీనివాసులురెడ్డి అధికంగా పడి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి , పచ్చిపాల శంకర్ రెడ్డి సాయి సేవా ట్రస్టు వైస్ చైర్మన్ విజయలక్ష్మి, నేతలు జగదీష్, సాయియశ్వంత్‌రెడ్డి, ఖలీల్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం



కోవూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలు ఆదివారం కన్నుల పండువగా గ్రామోత్సవ నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ విగ్రహాలకు ప్రత్యేకంగా పూలతో అలంకరించి నిర్వాహకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాధులు



**వింజమూరు,సెప్టెంబం4,ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో వినాయకచవితి సందర్భంగా వాడ వాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. మండలంలో గత ఐదు రోజులుగా భక్తులతో పూజలు అందుకున్న గణనాధుడు ప్రత్యేక రధాలపై కొలువదీరి గణపతిమొప్పా మోరియా అంటూ డిజె సంగీతం మధ్య రంగులు చల్లుకుంటూ యువత కేరింతలు కొడుతూ నిమజ్జనానికి తరలించారు. పట్టణంలోని రజకబజారులో ఏర్పాటు చేసిన శివపార్వతుల సమేతంగా కొలువుదీరిన గణపయ్య లడ్డు 26వేల రూపాయలకు వేలంపాట పాడి భక్తులు దక్కించుకున్నారు.

## కేతిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేత్రదానం



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరుకు చెందిన కేతిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (71) ఆదివారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా గండవరపు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. తమ సమీప బంధువు ప్రభాకర్‌రెడ్డి నేత్రదానం, రక్తదానం కార్యక్రమాలు ప్రోత్సహించే వారన్నారు. ఆయన కోరిక మేరకు రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా నేత్రదానం చేయడం జరిగిందన్నారు. కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఆగిన నేత్రదాన కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధరించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా మృతి చెందితే తమకు సమాచారం అందజేస్తే నేత్రదానికి ఏర్పాటు చేస్తామన్నారు. మరణానంతరం కళ్ళను కాటికకు పంపకుండా అంధులకు ఇచ్చి కంటి చూపు ప్రసాదించాలన్నారు. నేత్రదానానికి మించిన దానం మరో దానం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు బాలాజీసింగ్, లాలేష్‌లు కార్నియాలను సేకరించారు. రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఐ.రాజశేఖర్ నేత్రదాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు సౌదం- గౌతంరెడ్డి (సంగం) బ్యారేజి నిర్మాణం







సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త 140 సంవత్సరాల క్రితం సర్‌ఆర్థర్ కాటన్ నిర్మాణం చేసిన సంగం ఆనకట్ట చిక్కిశల్యమైపోయింది. ఆ ప్రదేశంలో గౌతం రెడ్డి సంగం బ్యారేజి నిర్మాణం పూర్తి అయింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని గౌతంరెడ్డి (సం గం) బ్యారేజి పూర్తి స్థాయిలో అన్ని హంగులతో నిర్మాణం పూర్తి అయి ఈనెల 6న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. ఆరు నియోజకవర్గాల రైతుల కలసౌదం గౌతంరెడ్డి (సంగం)బ్యారేజి నిర్మాణం ఈనెల 6న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జాతికి అంకితం కాబోతుంది. ఈవార్తతో రైతులలో ఆనందోత్సవాలు వెల్లివిరిస్తున్నాయి. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా 2006లో శంకుస్థాపన గావించబడ్డ సంగం బ్యారేజి నిర్మాణం ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. ఇకపై సంగం ఆనకట్టపైన ఇసుక బస్తాల మోత తప్పింది. ఇకపై పెన్నానదికి ఉత్తర,దక్షణానా ఉన్న ప్రాంతాలు బ్యారేజి కారణంగా పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యం ఏర్పడి ఊహాలకందని అబివృద్ధి చెందనుంది. బ్యారేజి వద్ద దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాలు ఎంతో అందంగా ఏర్పాటు చేశారు.

కనుపూరు కెనాల్,కావలి కెనాల్,కనిగిరి ప్రధాన కాలువ,లెఫ్ట్ అండర్ స్లూయిస్,రైట్ అండర్ స్లూయిస్‌ల నీటి విడుదలకు గౌతంరెడ్డి బ్యారేజి నిర్మాణం పుణ్యమాంటు ఎంతో సులభరతమైంది .సంగం బ్యారేజి కృష్ణా బ్యారేజి కన్నా పెద్దది .సంగం బ్యారేజికి 85 గేట్లు ఏర్పాటు చేశారు.బ్యారేజి నిర్మాణంతో 4 లక్షల ఏకరాలకు పుష్కలంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా రెండు కార్లకు సాగునీరు అందనుంది.బ్యారేజి చుట్టు పక్కల ప్రాంతాలు భూగర్భ జలాలు పెరిగి పంటపొలాలు సస్యశ్యామలంగా పండనున్నాయి.భవిష్యత్తులో సంగం

# ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక డ్రైవ్



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం చేపడుతున్నట్లు కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. 2023 జనవరి 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది నాలుగు సార్లు యువ ఓటరు ఓటు నమోదుకు అవకాశంను భారత ఎన్నికల కమీషన్ కల్పించిందని తెలిపారు. ఈ కమీషన్ 2023 సవరణలు ప్రారంభించిందన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా గానీ బూత్ లెవల్ అధికారుల ద్వారా గానీ ఓటు నమోదు, సవరణ, పేరు,చిరునామా మార్పులకు సంబం ధించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోలేరమ్మ తల్లి కొలువులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసన్న

**విడవలూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** విడవలూరు మండలం రామచంద్రపురం గ్రామంలో పోలేరమ్మ పోతురాజుస్వామి దుర్గమ్మ తల్లికి ఆదివారం జరిగిన జాతరలో మాజీ మంత్రి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి మత్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ దేవతల దర్శనం అందుకున్నారు. 5 రోజులు పాటు జరిగిన కొలువు కార్యక్రమం కోలహలంగా ఆదివారం ముగిసింది. ఈకార్యక్రమంలో నెలూరు నగర డిప్యూటి మేయర్ రూప్‌కు మార్‌యాదవ్, రాష్ట్ర ఆప్కాప్ చైర మ్‌న్ కొండూరు అనీల్‌బాబు,డిఎబి చైర్మెన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, డిసిఎంఎస్ చైర్మెన్ వీరిచల పతిరావు, మాజీఎంసి చైర్మెన్ అచ్యుత్‌రెడ్డి, వైసిపి మండల గౌరవాధ్యక్షులు నవీన్‌రెడ్డి,ఏపి మత ్యకార కార్పోరే షన్ డైరెక్టర్ బి తిరపతయ్య, స్దానిక సర్పంచ్ కరి పింగారి శ్రీనివాసులు గ్రామాల కాపులు, బుచ్చింగారి సూలుము,కాటం నరసింహులు, కాటం రాములు, గ్రామ పెద్దలు పాల్గోన్నారు.



# వైభవంగా గణేష్ నిమజ్జనం

**లింగసముద్రం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త** మండలంలో 5వ రోజు వినాయకుని నిమజ్జనం వైభవంగా జరిగింది. ఆదివారం పెద్దపవని, లింగస ముద్రం, మాలకొండరాయినిపాలెం, మొగిలిచర్లతో పాటు పలు గ్రామాల్లో వినాయకుని పూజలు అనంతరం వీధుల్లో ఊరేగింపు చేశారు. పిల్లలు, పెద్దలు, మహిళలు రంగుల చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం ఎ లాంటి అవాంతరాలు లేకుండా ఘనంగా జరిగాయి. పోలీసులు గట్టి బందోబస్తు



# నేడు బాలల హక్కుల కమిషన్ చైర్మన్ పర్యటన

**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేశలి అప్పారావు,సభ్యులు రాజేంద్రసోమవారం నెల్లూరుజిల్లాలో పర్యటిస్తారని ఐసిడియస్ ప్రాజెక్ట డైరెక్ట ర్‌టి.ఉమా మహేశ్వరీ ఒక ప్రకటనలోతెలి పారు. మహిళా శిశుసంక్షేమశాఖ నిర్వహిస్తున్న శిశు గృ హ,ప్రభుత్వ,స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న బాలల గృహాలను సందర్శించి నెల్లూరుజిల్లాలో బాలల పరిరక్షణ కొరకు నిర్వహిస్తున్న పథకాల అమలు తీరుతెన్నులుపైన సంబంధిత అధికారులతో రివ్యూ చేయడం జరుగు తుందని పీడీ తెలిపారు.ఇక్కడ ప ర్యటన ముగిసిన తరువాత తిరుపతిజిల్లా పర్య టనకు వెళతారని ఆమె తెలిపారు.

## వేడుకగా గణేష్ నిమజ్జనం














